నవభూమి
హైదరాబాద్
22 మార్చి ,2025 శనివారం|పేజీలు:5
www.epaper.navabhoomi.in

# రేవంత్‌తో హరీష్‌రావు భేటీ

**సీతాఫల్‌మండి జూనియర్, డిగ్రీ కళాశాల విషయంలో పద్మారావుతో కలసి సీఎం రేవంత్‌ను కలిసానన్న హరీశ్**



**హైదరాబాద్:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని శుక్రవారం అసెంబ్లీలో మాజీమంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే పద్మారావు కలిశారు. అలాగే మాజీమంత్రి మల్లారెడ్డి కుటుంబ సమేతంగా సీఎం రేవంత్‌ను కలిశారు. మెడికల్ కళాశాల సీట్ల పెంపు కోసం సీఎంను కలిసినట్లు మర్రి రాజశేఖరరెడ్డి చెప్పారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై హరీష్‌రావు చర్చించారు. ఈ భేటీ అనంతరం మీడియాతో హరీష్‌రావు మాట్లాడారు. సీతాఫల్‌మండి జూనియర్, డిగ్రీ కళాశాల విషయంలో పద్మారావుతో కలసి సీఎం రేవంత్‌ను కలిశానని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ సీతాఫల్‌మండి కళాశాలకు రూ.32కోట్లు కేటాయించారని గుర్తుచేశారు. కేసీఆర్ కేటాయించిన పనులను రేవంత్ ప్రభుత్వం అర్ధాంతరంగా ఆపేసిందని హరీష్‌రావు చెప్పారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీల 'బడే భాయ్.. చోటే భాయ్ బంధం' అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్‌రెడ్డి బయటపెట్టారని అన్నారు. కేంద్రం తెలంగాణకు నిధులు ఇవ్వకపోయినా.. తన ప్రసంగంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పల్లెత్తు మాట అనలేదని అన్నారు. కాంగ్రెస్, బీజేపీకి తాము సమాన దూరంగా ఉంటామని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీది తెలంగాణ ప్రజల పక్షమని తెలిపారు. బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర రెడ్డి, కాంగ్రెస్ కంటే.. సభలో బీఆర్ఎస్‌ను ఎక్కువ టార్గెట్ చేస్తున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డిపై తాను మాట్లాడినంత గట్టిగా ఎవరూ మాట్లాడలేదని చెప్పారు. తాను రేవంత్ బట్టలు విప్పితే.. మహేశ్వరరెడ్డి రేవంత్‌ను కవర్ చేశారని అన్నారు. కాంగ్రెస్ పిలిస్తే పోవటం లేదని డీఎంకే నేతల ఆహ్వానం మేరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెన్నైవెళ్తున్నారని తెలిపారు. దక్షిణాదికి జరుగుతున్న అన్యాయంపై మెదట మాట్లాడిందే బీఆర్ఎస్ అని గుర్తుచేశారు. డీలిమిటేషన్‌పై కాంగ్రెస్ పార్టీకి ఓ స్టాండ్ లేదు... క్లారిటీ లేదని హరీష్‌రావు విమర్శించారు.

**నాబార్డ్ చైర్మన్‌తో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ..**


తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో శుక్రవారం నాబార్డ్ చైర్మన్ షాజీ కేవీ భేటీ అయ్యారు. ఆర్ఐడీఫ్ కింద తక్కువ వడ్డీకి రుణాలు అందించాలని నాబార్డు చైర్మన్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. మైక్రో ఇరిగేషన్‌కు నిధులు ఇవ్వాలని ముఖ్యమంత్రి కోరారు. కో-ఆపరేటివ్ సొసైటీలను బలోపేతం చేయాలని, కొత్తగా మరిన్ని కో-ఆపరేటివ్ సొసైటీలను ఏర్పాటు చేయాలని నాబార్డు చైర్మన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. స్వయంసహాయక సంఘాల మహిళా గ్రూపులకు ప్రత్యేక పథకాన్ని రూపొందించాలని సీఎం కోరారు.

ఐకేపీ, గోడౌన్స్, రైస్ మిల్లులను నాబార్డుకు అనుసంధానం చేసి రాష్ట్రంలో మిల్లింగ్ కెపాసిటీ పెంచేందుకు సహకరించాలని ముఖ్యమంత్రి అడిగారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మంజూరైన నాబార్డు స్కీమ్స్ నిధులు మార్చ్ 31వ తేదీలోగా ఉపయోగించుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. నాబార్డు పరిధిలోని స్కీములన్నింటినీ వచ్చే ఆర్థిక సంవత్సరంలో వీలైనంత ఎక్కువగా ఉపయోగించుకోవాలని సీఎం సూచించారు. స్వయం సహాయక మహిళా సంఘాలకు అందించే సోలార్ ప్లాంట్స్ నిర్వహణను నాబార్డుకు అనుసంధానం చేయాలని సూచించారు. కొత్త గ్రామపంచాయతీలకు రూరల్ కనెక్టివిటీ పెంచేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కొత్త జిల్లాల్లో కొన్ని డీసీసీబీలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రికి నాబార్డు చైర్మన్ ప్రతిపాదించారు. ఈ సమావేశంలో నాబార్డు ప్రతినిధులతో పాటు తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.

# రేషన్ కార్డు దారులకు శుభవార్త

**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలోని తెల్ల రేషన్ కార్డు దారులకు ప్రభుత్వం పండగలాంటి వార్త చెప్పింది. ఉగాది నుంచి రేషన్ షాపులలో సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు ప్రకటించింది. ఉగాది రోజున హుజూర్ నగర్ నియోజకవర్గంలో సన్నిబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంబించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఉగాది రోజు ఉత్తమ్ కుమార్ రెడ్డి సతీసమేతంగా మటంపల్లి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో పూజ అనంతరం సన్నబియ్యం పంపిణీ ప్రారంభిస్తారు. మటంపల్లి ఆలయంలో పంచాంగ శ్రావణ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొననున్నారు.

కాగా రాష్ట్రంలోని అన్ని రేషన్ షాపుల్లో ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీని చేస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణీని మటంపల్లిలోనే సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించేలా ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. ఇందుకోసం స్థల ఎంపికకు చర్యలు తీసుకున్నామని, అన్ని వివరాలను త్వరలోనే అధికారికంగా ప్రకటిస్తామని చెప్పారు. రాష్ట్రంలోని పేద, దిగువ మధ్య తరగతి వర్గాల కోసం చారిత్రక నిర్ణయం తీసుకునే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రాష్ట్రంలో ఆహార భద్రత కార్డులు కలిగిన ప్రతి ఒక్కరికీ ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు ప్రకటించింది.



కుటుంబంలో ఎంత మంది ఉంటే ఒకొక్కరికీ 6 కిలోల చొప్పున అందజేస్తారు. అయితే, ప్రస్తుతం పంపిణీ చేస్తున్న దొడ్డు బియ్యం తినడానికి అనువుగా ఉండడం లేదు. రేషన్‌కార్డుదారుల్లో దాదాపు 85 శాతం మంది ఆ బియ్యాన్ని కిలోకు రూ.10 చొప్పున బహిరంగ మార్కెట్‌లో అమ్ముకుని, సన్న బియ్యం కొనుక్కుంటున్నారు. ఆ బియ్యాన్ని మరింతగా పాలిష్ చేసి, సన్న బియ్యంగా మార్చడం ద్వారా దళారులు భారీగా లాభపడుతున్నారు.

దీంతో రేషన్‌కార్డుదారులకు దొడ్డు బియ్యం బదులుగా సన్న బియ్యం ఇస్తే.. నూటికి నూరు శాతం మంది తినడానికి వినియోగించుకుంటారని ప్రభుత్వం భావిస్తోంది. అది కూడా ఉచితంగా ఇస్తే పేదలకు ఉపయోగకరంగా ఉండడంతోపాటు సర్కార్‌కు మంచి పేరు వస్తుందన్న ఆలోచన చేసింది.

ఈ నిర్ణయంతో బహిరంగ మార్కెట్‌లో మేలిమి రకం సన్న బియ్యం ధరలు సైతం దిగొస్తాయని అంచనా వేస్తోంది. ప్రస్తుత వానాకాలంలో పండిన సూపర్ ఫైన్ బియ్యాన్నే రేషన్ షాపుల్లో పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది

# ఇది గట్టి బడ్జెట్టా... ఒట్టి బడ్జెట్టా

**❑ అసెంబ్లీలో సర్కార్‌పై హరీష్ ఫైర్**



**హైదరాబాద్, మార్చి 21:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్నాయి. బడ్జెట్‌పై చర్చలో భాగంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ. శాసనసభకు బడ్జెట్ చాలా ముఖ్యమన్నారు. సభలో బడ్జెట్ ఆమోదం ముఖ్యమైన కార్యక్రమమని తెలిపారు. ప్రభుత్వానికి సహనశీలత, ఓపిక ఉండాలన్నారు. ప్రసంగం మధ్యలో మంత్రులు జోక్యం చేసుకోకుండా చూడాలని కోరారు. సభలో ఏం మాట్లాడాలో చెబితే అదే మాట్లాడతామన్నారు. ఆర్థిక మంత్రి భట్టి ప్రవేశపెట్టింది ఇది గట్టి బడ్జెట్టా. ఒట్టి బడ్జెట్టా చెప్పాలన్నారు. గతేడాది బడ్జెట్‌ను సమీక్షించుకోవాల్సి ఉందని అన్నారు. ఎన్నికలకు ముందు నో ఎల్ఆర్ఎస్.. నో బీఆర్ఎస్ అన్నారని.. ఎన్నికలకు ముందు ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేస్తామన్నారని గుర్తుచేశారు. ఇవాళ ఎల్ఆర్ఎస్ కోసం ముక్కుపిండి వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. రూ.30వేల కోట్ల విలువైన భూములు అమ్మకానికి పెట్టారన్నారు. రుణమాఫీ రూ.31వేల కోట్లు సమీకరించుకున్నట్లు గత బడ్జెట్‌లో చెప్పారన్నారు. ఎన్నికల ముందు మార్కు పేరిట వాగ్దానాలు ఇచ్చారని.. ఎన్నికల తర్వాత వాగ్దానాలను ఏమార్చారని విమర్శించారు. గతంలో ఫార్మా సిటీకి భూములు సేకరిస్తే కాంగ్రెస్ నిరసనలు చేసిందని.. కాంగ్రెస్ వచ్చాక ఫార్మా సిటీ భూములు వెనక్కి ఇస్తామన్నారని తెలిపారు. కాంగ్రెస్ వచ్చాక వెనక్కి ఇచ్చేది పోయి మళ్లీ లాక్కుంటామని చెబుతున్నారన్నారు. ఫార్మా సిటీ పేరును ఫ్యూచర్ సిటీగా మార్చి తిరిగి భూములు లాక్కుంటున్నారని ఆరోపించారు. గతంలో నిర్ధరక ఆస్తులు అమ్మితే ఎలా విక్రయిస్తారన్నారని అన్నారు. రుణమాఫీలో విఫలమైనవారు..తమ చిత్తశుద్ధిని శంకిస్తున్నారని గతంలో భట్టి చెప్పారని.. అయితే ఇవాళ చేతగానివారెవరు, మాట తప్పిందెవరు.. చిత్తశుద్ధిలేని వారెవరో తేలిపోయిందని మాజీ మంత్రి వెల్లడించారు.

ఈసారి బడ్జెట్‌లో కౌలు రైతుల ప్రస్తావనే లేదన్నారు. మహిళా సంఘాలకు స్కూల్ యూనిఫామ్స్ కుట్టుకూలీ పెంచినట్లు చెప్పారని.. కుట్టుకూలీ రూ.50 నుంచి రూ.75కి పెంచినట్లు చెప్పారన్నారు. రూ.20 వేల కోట్లు మాత్రమే రుణమాఫీ చేసినట్లు ఒప్పుకున్నారని తెలిపారు. రైతు బంధు కింద ఎకరానికి రూ.15 వేలు చెల్లిస్తామన్న సంకల్పం ఏమైందని ప్రశ్నించారు. గత బడ్జెట్‌లో పథకం కింద రైతుబంధు నిధులు ఇస్తామని చెప్పారని.. రైతులు, కౌలు రైతులకు రైతు భరోసా, రైతు బీమా ఇస్తామని చెప్పారని.. కౌలు రైతులను రైతులే చూసుకోవాలని చెబుతున్నారని మండిపడ్డారు. ఇందిరమ్మ ఇళ్లకు బడ్జెట్‌లో నిధులు కేటాయించినట్లు చెప్పారన్నారు. కాంగ్రెస్ పాలనలో 4.5 లక్షల ఇళ్లు కాదు కదా.. 4 ఇళ్లు కూడా కట్టలేదని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీలు ఇళ్లు కట్టుకుంటే రూ.6 లక్షలు ఇస్తామని గొప్పగా చెప్పారని.. ఈసారి ప్రసంగంలో రూ.లక్ష మాయమైందని ఎద్దేవా చేశారు. దళిత, గిరిజనులను ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు. బీఆర్ఎస్ పాలనలో వాహనాల అమ్మకాలు జోరుగా జరిగాయన్నారు. తెలంగాణలో వాహనాల విక్రయాలు పడిపోయాయని తెలిపారు. దివ్యంగా ఉన్న రాష్ట్రాన్ని దివాళా అని ప్రచారం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రైజింగ్ అని సీఎం రేవంత్ గొప్పలు చెప్పారని.. సీఎం ప్రచారంతో తెలంగాణకు పెట్టుబడులు ఆగిపోయాయంటూ హరీష్ రావు ఫైర్ అయ్యారు. గతంలో దివాళా తీసింది రాష్ట్రం కాదని.. తమరి ఆలోచనా విధానమన్నారు. కాంగ్రెస్ విధానాలు, పరిపాలనలో దివాళాతనం కనిపిస్తోందన్నారు. బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం దివాళా తీయలేదని గమనించాలన్నారు. కాంగ్రెస్ 6 గ్యారెంటీలు ఆవిరయ్యాయని వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో కోటి మంది ఉపాధి హామీ కూలీలు ఉన్నారని తెలిపారు. లక్షలోపు మందికే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇచ్చారన్నారు. ప్రధాన ప్రతిపక్షం సూచనలు తీసుకుంటే ప్రభుత్వానికి మేలు జరుగుతుందన్నారు. 2014లో రూ.62వేల కోట్ల నుంచి 2023 నాటికి రూ.2.31 లక్షల కోట్లకు పెంచామని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో ప్రభుత్వ ఆదాయం 4 రెట్లు పెంచామని చెప్పుకొచ్చారు. ఆదాయ వనరుల వృద్ధిలో తెలంగాణను నెంబర్‌వన్‌గా నిలిపామన్నారు. బీఆర్ఎస్ కృషితో తెలంగాణలో సాగు విస్తీర్ణం వృద్ధి చెందిందన్నారు. ప్రభుత్వ అసమర్థతతో లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోతున్న పరిస్థితి అని అన్నారు. చేతి గుర్తు చేతకాని పాలనలో రైతు మళ్లీ అప్పు కోసం చేయి చాచాల్సి వస్తోందంటూ వ్యాఖ్యలు చేశారు. సంపూర్ణ రుణమాఫీ కోసం రూ.49,500 కోట్లు కావాలని మాజీ మంత్రి అన్నారు.'అందినకాడికి అప్పులు చేసుడు, విచ్చలవిడిగా భూములు అమ్ముడు. ఇదే రేవంత్ మార్కు పాలన. తన పరిపాలన నెగిటివ్ ఎఫెక్ట్ వల్ల రాష్ట్ర ఆర్థిక వృద్ధి రేటు తగ్గిపోతుంటే తన వైఫల్యాన్ని కప్పిపుచ్చడానికి సీఎం ఈ మధ్య కొత్త వాదన షురూ చేసిండు. దేశమంతా ఆర్థిక మాంద్యం ఉంది, అందుకే ఆదాయం తగ్గిందని సెలవిస్తున్నాడు

# ఏబిసి వర్గీకరణ చట్టబద్ధత కల్పించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు

## మంత్రి వర్యులు దామోదర్ రాజనర్సింహ ఉద్యమాల ముద్దుబిడ్డ మందకృష్ణకి, ప్రత్యేక ధన్యవాదాలు

**ఎల్బీనగర్-నవభూమి ప్రతినిధి-** ఈరోజు 20, మార్చి, ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర పాలాభిషేకం చేశారు బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు కోడిగంటి నరసింహ , హక్కుల దండు వ్యవస్థాపక అధ్యక్షులు చింతల రాజలింగం బి జె హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కడమంచి సహదేవుడు బి జె హెచ్ పి ఎస్ కోశాధికారి తూర్పాటి చిన్న కోటయ్య గారు గ్రేటర్ హైదరాబాద్ హక్కుల పోరాట సమితి నాయకులు గగనం సాయి నారాయణ ,సిరిగిరి శివ, బైల్పాటి రాము, హక్కుల దండు నాయకులు కడమంచి ఎల్లేష్ కడమంచి మల్లేష్ చిత్తారి నరసింహ చిత్తారి శ్రీనివాస్ , విభూది రాములు , గడ్డం రవీంద్రర్, ఆశ్వ లక్ష్మయ్య, పాలేటి శంకర్ ,సదుల తిరుమలహరి తదితరులు పాల్గొన్నారు, ఇట్టి కార్యక్రమం విజయవంతం చేయడం జరిగింది

# సిఎం చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు



**కుత్బుల్లాపూర్ - మార్చి 21:(నవభూమి ప్రతినిధి)** కాంగ్రెస్ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ ఆశయం ప్రకారం ఎన్నో దశాబ్దాల ఎస్సీ వర్గీకరణ ఆకాంక్షను నెరవేర్చిన మన ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చిత్రపటానికి దుండిగల్ మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతకింది సురేశ్ అధ్వర్యంలోపాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ ఛైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి గారు,మాజీ కౌన్సిలర్ రాము గౌడ్,జిల్లా కిసాన్ సెల్ అద్యక్షులు కర్రోల్ల సదానందం,దుండిగల్ మున్సిపాలిటీ ఓబిసి సెల్ అధ్యక్షులు కుమార్ యాదవ్,అర్కల విజయ్ గౌడ్,పరశురాం గౌడ్,రాహుల్, ధర్మారెడ్డి,చెవిటి శ్రీనివాస్ మరియు దుండిగల్ మున్సిపాలిటీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# దక్షిణాధి రాష్ట్రంలో జేఏసి సమావేశానికి హాజరుకానున్న బిఆర్ఎస్ బృందం

**హైదరాబాద్ - మార్చి 21:(నవభూమి ప్రతినిధి)** శంషాబాద్ విమానాశ్రయం నుండి చెన్నై బయల్దేరి వెళ్లిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి,జగదీశ్ రెడ్డి,మాజీ ఎంపీ వినోద్ కుమార్, ఎమెల్సీ శంభీపూర్ రాజు యంపీ గాయత్రి రవి గార్లతో పాటు తదితరులు.రేపు ఉదయం దక్షిణాది రాష్ట్రాల జేఏసీ సమావేశానికి హాజరుకానున్న బీఆర్ఎస్ బృందం. రేపు స్టాలిన్‌తో సమావేశం ముగిసిన అనంతరం మాజీ గవర్నర్ నరసింహన్ ఇంటికి వెళ్లనున్న కేటీఆర్

# పన్నులు చెల్లించండి- అభివృద్ధికి సహకరించాలి

**కుత్బుల్లాపూర్ - మార్చి 21:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని ఇంటి యజమాను దారులకు వ్యాపారస్తులకు ఈ ఆర్థిక సంవత్సరం 31-మర్చి -2025 నాటితో ముగుస్తున్నందున తక్షణమే మీ యొక్క ఆస్తి ట్రేడ్ లైసన్స్ పన్నులు చెల్లించగలరు, లేని యెడల ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా మీ యొక్క ఆస్తులను మున్సిపల్ చట్టం -2019 రెవెన్యూ ‘ రికవరి చట్టం 1964 ప్రకారం. జప్తు చేయబడును మీ యొక్క డ్రైనేజి బ్లాక్ చేయబడును. కావున వెంటనే పన్నులు. చెల్లించి మున్సిపల్ కార్పోర్మెషన్ వారికి సహకరించాలనీ కమీషనర్ కోరారు

# ఒబెసిటీ సమస్యపై పోరాటం

## ■ ప్రపంచ ఒబెసిటీ దినోత్సవం సందర్భంగా అవగాహన - పరిష్కారాలు

**హైదరాబాద్, మార్చ్ 21(నవభూమి ప్రతినిధి)** ప్రపంచ ఒబెసిటీ దినోత్సవాన్ని పురస్కరించుకొని, హైదరాబాద్ బ్లూ హాస్పిటల్‌కు చెందిన ప్రముఖ బెరియాట్రిక్ సర్జన్ డాక్టర్ వేణుమాధవ్ దేశగాని , ఒబెసిటీని కేవలం జీవనశైలికి సంబంధించిన సమస్యగా కాకుండా ఒక దీర్ఘకాలిక వైద్య స్థితిగా గుర్తించి దానిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. ప్రపంచ ఒబెసిటీ దినోత్సవాన్నీ పురస్కరించుకొని, విస్తృతమవుతున్న ఊబకాయ మహమ్మారిపై అవగాహన కల్పించడానికి, ప్రచారం చేయడానికి చర్యలు చేపట్టడానికి ఒక గ్లోబల్ వేదికగా పనిచేస్తుంది. ఊబకాయం వల్ల షుగర్, హృద్రోగ, కీళ్ల వ్యాధులు వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు కారణం అవుతుందని డాక్టర్ వేణుమాధవ్ దేశగాని వివరించారు.

**ఒబెసిటీ ఒక సమగ్ర వ్యాధి:**

ఇది జన్యు, పర్యావరణ జీవనశైలికి సంబంధించిన అంశాల ప్రభావంతో ఏర్పడుతుంది. మెటాబాలిక్ డిజార్డర్స్, శరీర కదలికలలో తగ్గుదల , జీవిత కాలం జీవన ప్రమాణాల తగ్గుదల వంటి అనేక సమస్యలతో ఒబెసిటీ అనుసంధానమై ఉంది. ఆహారం వ్యాయామం ముఖ్యమైనదైనా, తీవ్రమైన ఒబెసిటీ ఉన్న వ్యక్తులు సంప్రదాయ పద్ధతుల ద్వారా స్థిరమైన బరువు తగ్గుదల సాధించడంలో సవాళ్లను ఎదుర్కొంటారు. ఇలాంటి సందర్భాల్లో, బెరియాట్రిక్ సర్జరీ వంటి వైద్య పద్ధతులు వినూత్న పరిష్కారాలను అందిస్తాయి.

డాక్టర్ దేశగాని వివరిస్తూ, “బేరియాట్రిక్ సర్జరీ తీవ్రమైన ఒబెసిటీ కోసం శాస్త్రీయంగా నిరూపితమైన, సమర్థవంతమైన చికిత్స. ఇది గణనీయమైన బరువు తగ్గుదలకు దోహదపడి , ఒబెసిటీకి సంబంధించిన అనేక సమస్యల నుండి ఉపశమనం లేదా మెరుగుదలను కలిగిస్తుంది” అన్నారు. ప్రాముఖ్యమైన

**సర్జరీ పద్ధతులు:**

స్లీవ్ గాస్ట్రెక్టమీ: కడుపు పరిమాణాన్ని తగ్గించడం ద్వారా,ఆకలి తగ్గి బరువు తగ్గేలా హార్మోనల్ మార్పులకు దోహదం చేస్తుంది.

**గాస్ట్రిక్ బైపాస్:** జీర్ణక్రమాన్ని మార్చి, క్యాలరీ శోషణను తగ్గిస్తుంది మరియు ఆకలి హార్మోన్లను నియంత్రిస్తుంది.

డ్యూడెనల్ స్విచ్: బరువు తగ్గుదల, మెటాబాలిక్ లాభాలను పెంచే కఠినమైన ప్రక్రియ.



డాక్టర్ వేణుమాధవ్

కేస్ స్టడీ:39 ఏళ్ల మహిళ, ఆమె ఒకప్పుడు 204 కిలోల బరువుతోబాధపడిన తమ అనుభవాన్ని పంచుకున్నారు: “నిరంతరం ఒబెసిటీ, కీళ్ల నొప్పి, నిద్రాసాధక శ్వాస సంబంధిత సమస్యలు, అలసటలతో బాధపడ్డాను. ఎన్నో డైట్ ప్రయత్నాలు చేసినా, దీర్ఘకాలిక ఫలితాలు రాలేదు. డాక్టర్ వేణుమాధవ్ దేశగాని ని సంప్రదించిన తరువాత, మిని గాస్ట్రిక్ బైపాస్ సర్జరీని ఎంచుకున్నాను. ఇది నా జీవితంలో తీసుకున్న ఉత్తమ నిర్ణయం. ఒక సంవత్సరంలోనే 100 కిలోల బరువు తగ్గాను, నా ఆరోగ్యంచాలామెరుగుపడింది, మరియు నా ఆత్మవిశ్వాసం పెరిగింది. నా ఈ ప్రయాణం కేవలం బరువు తగ్గుదల కోసం కాకుండా, నా జీవితాన్ని తిరిగి నియంత్రించుకోవడంపై ఉంది.”

**సామాజిక ముద్రలపై పోరాటం:**

ఒబెసిటీని వ్యక్తిగత వైఫల్యంగా కాకుండా ఒక క్లిష్టమైన వైద్య సమస్యగా భావించే సమాజ దృక్పథం అవసరం. డాక్టర్ దేశగాని సూచిస్తూ, “ఒబెసిటీకి వైద్య చికిత్స అవసరం, విమర్శ కాదు.

నా లక్ష్యం అవగాహన పెంచడం, రోగులను వారి ఆరోగ్యానికి సరైన నిర్ణయాలు తీసుకునేలా ప్రేరేపించడం” అన్నారు. ప్రపంచ ఒబెసిటీ దినోత్సవం సందర్భంగా, డాక్టర్ దేశగాని బ్లూ హాస్పిటల్ అందరికీ ఒబెసిటీ అవగాహనను ప్రోత్సహించాలని, ఆరోగ్యవంతమైన జీవనశైలిని మెరుగుపరచాలని ఒబెసిటీతో బాధపడుతున్నవారికి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు.

మీకు లేదా మీ కుటుంబ సభ్యులకు ఒబెసిటీ సంబంధిత ఆరోగ్య సమస్యలు ఉన్నాయా, వైద్య నిపుణులను సంప్రదించండి. ఆరోగ్యవంతమైన జీవితానికి ప్రయాణం జ్ఞానం, ఆమోదం, సరైనవైద్యమద్దతుతోప్రారంభమవుతుందన్నారు

# పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ ప్రవేశాలపై ఎస్ఎఫ్ఐ వినతిపత్రం

**కుత్బుల్లాపూర్ - మార్చి 21:(నవభూమి ప్రతినిధి)** పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ ప్రవేశాల్లో న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ,ఎస్ఎఫ్ఐ నాయకులు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు భగత్, జిల్లా కమిటీ సభ్యుడు నందేశ్వర్ మాట్లాడుతూ, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రభుత్వ విశ్వవిద్యాలయంగా ఉన్నందున ఇక్కడ పీజీ పూర్తి చేసిన విద్యార్థులకు పీహెచ్‌డీ ప్రవేశాల్లో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ విశ్వవిద్యాలయంలో ఎక్కువగా సామాన్య, పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు చదువుకుంటున్నారని, వారు తమ సొంత విశ్వవిద్యాలయంలోనే ఉన్నత చదువులు కొనసాగించేందుకు అవకాశం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఇతర విశ్వవిద్యాలయాల విద్యార్థుల కంటే మొదటగా ఇక్కడి విద్యార్థులను పరిగణనలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా, విశ్వవిద్యాలయంలో ప్రస్తుతం విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలను కూడా రిజిస్ట్రార్‌కు వివరించారు. ప్రత్యేకంగా తరగతి గదుల కొరత, మౌలిక వసతుల లేమి, గ్రంథాలయం,



ప్రయోగశాలలు, హాస్టల్ సమస్యలు మొదలైన అంశాలను ప్రస్తావించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని వీటిని త్వరగా పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్మంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాల ఎస్ఎఫ్ఐ నాయకులు %శ్రీవవశ్రీఝ%, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా విద్యార్థులు కనీస సామర్థ్యాలు నేర్చుకోవాలి

## ■ మండల విద్యా అధికారి టి రమ

**భద్రాచలం మార్చి 21 నవభూమి ప్రతినిధి:** భద్రాచల పట్టణంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, జగదీష్ కాలనీ భద్రాచలం నందు అల్ టీచింగ్ లెర్నింగ్ ప్రోగ్రాం ని జిల్లా కలెక్టర్. జిల్లా విద్యాశాఖ అధికారి. ఆదేశానుసారం భద్రాచలం మండల విద్యాశాఖ అధికారి టి. రమ ప్రారంభించారు. ప్రారంభ అనంతరం జరిగిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజా శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ కార్యక్రమం విద్యార్థుల కనీస సామర్థ్యాలను అభివృద్ధి పరచడానికి అల్ టూల్స్ ఉపకరిస్తాయని విద్యార్థులు వాటిని సద్వినియోగపరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న జయప్రకాష్, ప్రోగ్రాం మేనేజర్, ఐటీసీ భద్రాచలం వారు మాట్లాడుతూ ఐటిసి భద్రాచలం వారి సహకారంతో భద్రాచల పరిసర ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నామని పాఠశాలకు మౌలిక వసతుల సదుపాయాలు, ప్రథమ్ ద్వారా వాలంటీర్ల నిర్వహణ, ప్రథం ఇన్ఫోటెక్ వారి ద్వారా కంప్యూటర్ విద్య, హెల్త్ ఐజిన్ ప్రోగ్రామ్స్ నిర్వహిస్తున్నామని పాఠశాలలకు కావలసిన కనీస అవసరాలు తీర్చడానికి ముందుంటామని తెలియజేశారు. విద్యార్థులు సర్వతో ముఖాభివృద్ధి చెందాలి అంటే విద్య ద్వారా మాత్రమే సాధ్యమని తెలిపారు.

# నీటిని పొదుపుగా వాడకుంటే భవిష్యత్తులో యుద్ధాలు

- జలమండలి జనరల్ మేనేజర్ ఎం.బ్రిజేష్
- ఫ్రెండ్స్ వెల్ఫేర్ కన్వీనర్ రామస్వామి యాదవ్
- ఈ ఏడాది నినాదం "హిమనదాల సంరక్షణ"



**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చి 21:** నీటి వృధాను అరికట్టి పొదుపుగా వాడకుంటే భవిష్యత్తులో యుద్ధాలు తప్పవని నిపుణులు హెచ్చరించారు. ప్రపంచ జల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ప్రపంచ జల దినోత్సవ అవగాహనపై ముద్రించిన గోడ పత్రికను జలమండలి చందానగర్ డివిజన్-15 జనరల్ మేనేజర్ ఎం.బ్రిజేష్ హాఫీజ్ పేట లోని కార్యాలయంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐక్యరాజ్య సమితి ప్రతి సంవత్సరం మార్చి 22ను ప్రపంచ జలదినోత్సవంగా ప్రకటించి, దీనిపై వివిధ కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. దీని ప్రధాన ఉద్దేశం ప్రకృతి ప్రసాదించిన నీటిని పొదుపుగా వాడుకోవడంతో పాటు, భూగర్భ జలాలు కలుషితం కాకుండా చూడడమే ప్రధాన లక్ష్యంగా ప్రతి సంవత్సరం ఒక నినాదంతో నిర్వహిస్తున్నారని తెలియజేశారు. ఈ సంవత్సరం నినాదం "హిమనదాల సంరక్షణ" అని తెలిపారు. రోజు రోజుకీ భూతాపం పెరిగిపోతుంది. దీనికి కారణం గ్రీన్ హౌస్ వాయు ఉద్గారాలతో పాటు చెట్లను విరివిగా నరికివేయడం, ప్లాస్టిక్ వినియోగం అధికమవడంతో పాటు పకృతి ప్రసాదించిన వనరులను విరివిగా వాడటం వలన భూగర్భ జలాలు కలుషితం అవడం వల్ల పర్యావరణంలో పెను మార్పులు సంభవించి మంచు కొండలన్నీ కరిగి సముద్ర జలాల్లో కలవడం, సముద్రమట్టం పెరగడంతో పాటు వరదలు, కరువులు, కొండ చరియలు విరిగిపడడంతో పర్యావరణ వ్యవస్థలు దెబ్బతింటున్నాయని అన్నారు. ప్రపంచ నాగరికత అంతా నదీ తీర పరీవాహక ప్రాంతాలలోనే ఇనుమడించిందని అన్నారు. భూగోళంలో 97 శాతం ఉప్పు నీరే ఉందని, మిగతా మూడు శాతం నదులు, సరస్సులు, మంచు పర్వతాలు, భూగర్భ జలాల ద్వారా నీరు లభిస్తుందన్నారు. కేవలం నదులు, సరస్సులు, భూగర్భ జలాల ద్వారా లభించే నీరు మాత్రమే త్రాగునీరు, సాగునీరు, పారిశ్రామిక వినియోగానికి ఉపయోగ పడుతున్నాయని, సకల జీవకోటికి గాలి తర్వాత నీరే ప్రధానమైనదని పేర్కొన్నారు. చెరువుల ద్వారా 0.86 శాతం, నదుల ద్వారా 0.02 శాతం, భూగర్భ జలాల ద్వారా 0.12 శాతం మాత్రమే నీరు లభ్యమవుతున్నదని అన్నారు. ఒక ప్రక్క జనాభా పెరిగిపోవడం, భూగర్భ జలాలు రోజు రోజుకీ అడుగంటడం పారిశ్రామిక అవసరాలు పెరగడంతో ప్రపంచంలో 80 దేశాలు త్రాగునీటి సమస్యతో కొట్టుమిట్టాడుతున్నాయని వివరించారు. ఇప్పటికే మన గ్రామాలు, జిల్లాలు, రాష్ట్రాల మధ్య నీటి కొరకు ఘర్షణ వాతావరణం ఏర్పడిందని, భవిష్యత్తులో నీటికోసం దేశాల మధ్య కూడా యుద్ధాలు జరిగే ప్రమాదాలు పొంచి ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో అందరికీ పరిశుభ్రమైన త్రాగునీరు, సాగునీరు, ఇతర పారిశ్రామిక అవసరాలకు సరిపడా నీరు కావాలంటే, నీటికి పొదుపుగా వాడడం, వాడిన నీటిని తిరిగి వ్యవసాయానికి ఉపయోగించుకోవడంతో పాటు వ్యర్థాలను భూమిలోకి ఇంకకుండా చేయాలని చెప్పారు. అలాగే ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకొని భూగర్భ జలాలను పెంచుదామని, ఇది ఒక సామాజిక బాధ్యతగా భావించి ప్రతిఒక్కరూ నీటి సంరక్షణతో పాటు ఇతర రసాయనిక పదార్థాలతో కలుషితం కాకుండా కాపాడుకోవడం వంటి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఇది కేవలం ప్రభుత్వమే కాకుండా పౌర సమాజం, స్వచ్ఛంద సంస్థలు అందరూ కలిసి ఆచరిస్తే పర్యావరణ పరిరక్షణకు తోడ్పడి సకల జనులు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా అందరి చేత నీటి సంరక్షణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు నరేందర్ రెడ్డి, శరత్ రెడ్డి, సిబ్బంది, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శ్రీహరిబాబు, కౌండిన్యశ్రీ, నందూరి వెంకటేశ్వరరాజు, శివరామకృష్ణ, పాలెం శ్రీను, జనార్ధన్, బాలరాజు, సుధాకర్, యూసుఫ్, రామారావు, శివరామి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న పిసిసి కార్యదర్శి సొంటి పున్నారెడ్డి



**కుత్బుల్లాపూర్ - మార్చి21:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం ర్గ మైనారిటీ చైర్మన్ మహమ్మద్ అమీర్ సుల్తాన్ మీర్జా ఏర్పాటు చేసినటువంటి ఇఫ్తార్ విందుకి ముఖ్యఅతిథిగా పాల్గొన్న టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి కుత్బల్లాపూర్ నియోజక వర్గం 128 చింతల డివిజన్‌లో ఇఫ్తార్ విందు లో తెలంగాణ స్టేట్ వర్క్ బోర్డ్ చైర్మన్ అజ్మత్ తుల హుస్సేనితో కలిసి పాల్గొన్న టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి సొంటిరెడ్డి పున్నారెడ్డి మాట్లాడుతూ ముస్లిం సోదరుల పవిత్ర మాసమైన రంజాన్ పండుగ యొక్క ఇఫ్తార్ వేడుకలలో పాల్గొనడం తనకు ఎంతో సంతోషం గా ఉందని, ఇది మన దేశ ఔన్నత్యాన్ని , సంస్కృతిని , సాంప్రదాయాన్ని పెంపొందించే పండుగ అని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ హజ్ కమిటీ మెంబర్ ముజీబ్ ఖాన్, టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఉస్మాన్ అహ్మద్ ఖాన్, ఇంచార్జ్ మేడ్చల్ మల్కాజ్గిరి మైనారిటీ డిపార్ట్మెంట్ హుస్సేన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సయ్యద్ జహంగీర్ హుస్సేన్ ,రషీద్ బేగ్, రషీద్, కూన రఘుగౌడ్,128 డివిజన్ అధ్యక్షులు పండరి, పల్వార్ రెహమాన్ కుత్బుల్లాపూర్ మైనార్టీ నాయకులు

## ఎచ్ఎంటి కంపెనీ మేనేజ్మెంట్‌తో యూనియన్ సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్- మార్చి 21:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని జీడిమెట్ల ఎచ్ఎంటి కంపెనీ జిఎం రాజ బాబు, జెజిఎం షాహిన్,ఎచ్ ఆర్ కార్తీక్ గార్లతో జరిగిన యూనియన్ ఇంట్రడక్షన్ సమావేశంలో యూనియన్ లీడర్ ప్రెసిడెంట్ లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ యూనియన్ లీడర్స్ తో కలిసిపాల్గొన్నారు. అనంతరం యూనియన్ లీడర్స్ కార్మికులతో కలిసి ఎచ్ఎంటి కంపెనీని పర్యవేక్షించి.. కార్మికుల సమస్యలు తెలుసుకున్నారు.యూనియన్ లీడర్స్ కార్మికులు కూన శ్రీశైలం గౌడ్ ను శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.కార్మికుల సమస్యలను ఎచ్ఎంటి కంపెనీ మేనేజ్మెంట్ దృష్టికి తీసుకెళ్లామన్నారు.కార్మికుల సమస్యల పట్ల ఎచ్ఎంటి కంపెనీ మేనేజ్మెంట్ సభ్యులు సానుకూలంగా స్పందించి,కార్మికుల సమస్యలు సత్వరగా పరిష్కారించడానికి హామీ ఇచ్చారని అన్నారు. రిటైర్మెంట్ కార్మికుల బకాయిలపై కూడ చర్చించడం జరిగిందని అన్నారు..ఈ కార్యక్రమంలో యూనియన్ లీడర్ జనరల్ సెక్రెటరీ జి.శ్రీనివాస్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ పి.శ్రీశైలం,చీఫ్ వైస్ ప్రెసిడెంట్ కేశవ్,రతన్ కుమార్,వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ నాయక్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఏ.లక్ష్మణ్ జి, జెయింట్ సెక్రెటరీనరసింహచారి,ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాంబాబు,ట్రెజరర్ శ్రీహరి గార్లతోపాటు తదితరులు పాల్గొన్నారు..

## వివిధ కాలనీలలో ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి

**భద్రాచలం మార్చి 21 నవభూమి ప్రతినిధి:** మతోన్మాదుల నుండి కార్పొరేట్ శక్తుల నుండి ఈ దేశ రక్షణకు మరో స్వాతంత్ర పోరాటం నిర్వహించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి పిలుపునిచ్చారు. భగత్ సింగ్ 94వ వర్ధంతి సభలు భద్రాచలం పట్టణంలో 1వ వార్డు 19వ వార్డు 20 వార్డుల నందు ఘనంగా నిర్వహించారు.

## కార్పొరేటర్ రావుల శేషగిరిను కలిసిన నూతన కమిటీ సభ్యులు





**కుత్బుల్లాపూర్ - మార్చి 21:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం లోని గాజులరామారం డివిజన్ పరిధిలో హెచ్ ఏ ఎల్ కాలనీ నూతన కమిటీ ఏర్పాటైన సందర్భంగా కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి తదితరులు

## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి యువత కీలకపాత్ర

**రాయపర్తి మార్చి 21( నవభూమి ):** రాపయర్తి మండల పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి సమీక్ష సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని,యువ నాయకులకు దిశా నిర్దేశం చేసిన పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఈ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం యువత కీలకపాత్ర పోషించారని, సహకరించిన అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

## కలెక్టర్, ఎస్పీలను సన్మానించిన సింగరేణి డైరెక్టర్లు





**కొత్తగూడెం మార్చి 21 నవభూమి ప్రతినిధి:** జిల్లా కలెక్టర్ జితేందర్ వి. పాటిల్ ను సింగరేణి సంచాలకులు (ఆపరేషన్స్) యన్.వి. సూర్యనారాయణ, కె. వెంకటేశ్వరరావు, సంచాలకులు (ప్రాజెక్టు అండ్ ప్లానింగ్) అండ్ (పరిపాలన, సిబ్బంది అండ్ సంక్షేమం) యన్. రాధాకృష్ణ, జనరల్ మేనేజర్ (ఎస్టేట్స్) శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి, పూలమొక్కతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. అనంతరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ బి. రోహిత్ రాజు ను సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సంచాలకులు (ఆపరేషన్స్) యన్.వి. సూర్యనారాయణ కె. వెంకటేశ్వరరావు, సంచాలకులు (ప్రాజెక్టు అండ్ ప్లానింగ్) అండ్ (పరిపాలన, సిబ్బంది అండ్ సంక్షేమం), చందా లక్ష్మినారాయణ, జనరల్ మేనేజర్ (సెక్యూరిటీ) యన్. రాధాకృష్ణ, జనరల్ మేనేజర్ (ఎస్టేట్స్) మర్యాద పూర్వకంగా కలిసి, పూలబొకే, శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో జె. వేణుమాధవ్, ఎస్వో టూ జి.యం.(సెక్యూరిటీ), బి. తావుర్య, జూనియర్ ఎస్టేట్ అధికారి, మరియు డి. నారాయణరెడ్డి, జూనియర్ ఇన్ స్పెక్టర్, కార్పొరేట్ తదితరులు పాల్గొన్నారు

# జామే మసీదులో మాజీ ఎమ్మెల్యే సండ్ర ఇఫ్తార్ విందు



**సత్తుపల్లి, నవభూమి, మార్చి 21 :** జమే మసీద్ (పెద్ద మసీదు) లో శుక్రవారాన్ని పురస్కరించుకొని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. గత 15 సంవత్సరాల నుంచి ప్రతి ఏడాది రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని సండ్ర ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయటం ఆనవాయితీగా ఇస్తున్నారు. అందులో భాగంగా జమే మసీదులో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందులో ఇచ్చారు సందర్భంగా సండ్ర మాట్లాడుతూ కఠోర ఉపవాస దీక్షను చేసి సాయంత్రం వేళలో ఆహారం తీసుకోవటం నియమాల్లో ఒక భాగం అన్నారు. ఇఫ్తార్ ఏర్పాటు చేసే అవకాశం ఆ భగవంతుడు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా రంజాన్ మాసంలో ముస్లిం సోదరులందరికీ అంతా మంచి జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మల్లూరు అంకమరాజు, చాంద్ పాషా , అద్దంకి అనిల్, సత్తుపల్లి పట్టణ అధ్యక్షుడు రఫీ, వల్లభనేని పవన్, గాదె సురేష్, పర్వతనేని వేణు, జమే మసీద్ సదర్ నయాబ్ రసూల్, న్యాయవాది పాషా సలీం మాస్టారు ,మిద్దె శ్రీను తదితరులు పాల్గొన్నారు

# రూ.1.20 లక్షలతో ఆర్ఓ ప్లాంట్‌ను స్ఫూర్తి ప్రతినిధి వరక రామారావు కృషితో పాఠశాలలో ప్లాంట్ ఏర్పాటు



**కల్లూరు, నవభూమి, మార్చి 21:** స్థానిక ప్రాథమిక, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలల 300 మంది విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించే ఉద్దేశంతో రూ.1.20 లక్షలతో ఆర్ఓ ప్లాంట్‌ను స్ఫూర్తి ప్రతినిధి వరక రామారావు కృషితో పాఠశాలలో ప్లాంట్ ఏర్పాటు చేశారు. అమెరికాలోని ఏకం ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేసిన ఆర్ఓ ప్లాంట్ ను. స్ఫూర్తి ఫౌండేషన్ అధినేత శ్రీ వ్యాల్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వాసిరెడ్డి నాగ పద్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో శ్రీ వ్యాల్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులు చదువుతున్నారని వారికి కావలసిన సౌకర్యాలు ఏర్పాటు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. పేద విద్యార్థులు కష్టపడి చదివితే ఉన్నత శిఖరాల ను అధిరోహించి కుటుంబాలను బలోపేతం చేయడానికి దోహద పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రమాదేవి, అనిత కుమారి, ఎం వెంకటేశ్వర రావు, పణి శంకర్ రెడ్డి, స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు

# రైతు కంట నీరు ఆగాలంటే పంట చేలలోకి నీరు చేరాలి

**రాయపర్తి మార్చి 21 (నవభూమి):** రాయపర్తి మండలంలో గల వనమూరి మాటుకు మైలారం,రిజర్వాయర్ నుండి నీటి విడుదల, దాదాపు 400 ఎకరాలకు , నీటిని విడుదల చేసిన పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి మరియు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు నీటిని గురువారం అనగా 20వ తేదీ సాయంత్రం ఐదు గంటల సమయంలో రిజర్వాయర్ నుండి నీటిని విడుదల చేయడం జరిగింది ఆయకట్టు గ్రామాలు అనగా రాగన్న గూడెం పెరికేడు, పానిస్తాండా ,గట్టి కళ్ళు, కొండాపురం ,కుందూరు సోమవారం ,గుర్తూరు , మరియు వివిధ గ్రామాల ఆయకట్టు రైతులు నీటి విడుదలపై హర్షం వ్యక్తం చేస్తున్నారు

# మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత

- రూ.8.8 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన
- పీఏసీ ఛైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చి 21:** మౌలిక వసతులు కల్పించడానికి ప్రాధాన్యత ఇస్తున్నామని పిఎసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి, కొండాపూర్, గచ్చిబౌలి డివిజన్ల పరిధిలో రూ.8 కోట్ల 8 లక్షల 50 వేల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు స్థానిక కార్పొరేటర్లతో కలిసి ఎమ్మెల్యే గాంధీ శుక్రవారం శంకుస్థాపనలు చేశారు.

శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలో గల తారానగర్, బాపు నగర్, నెహ్రూ నగర్, గోపినగర్, మారుతి నగర్, సిఎంసి రెసిడెన్షియల్ ఎంక్లేవ్, సెంట్రల్ పార్క్ ఫేస్-1 కాలనీలలో రూ.2 కోట్ల 25 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణ పనులకు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి పీఏసీ ఛైర్మన్ గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు.

కొండాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ ఎ-బ్లాక్, అంజయ్య నగర్, సిద్దిక్ నగర్, కావూరి హిల్స్ కాలనీలలో రూ.2.25 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులను కార్పొరేటర్లు హమీద్ పటేల్, రాగం నాగేందర్ యాదవ్ లతో కలిసి ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన చేశారు.

గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని శ్రీకృష్ణ కాలనీ, నల్లగండ్ల ఎస్సీ బస్తి, టీఎన్జీఓస్ కాలనీ, నానక్రాంగూడ, రాయదుర్గం, మంగళ బస్తీ, కట్టెల బస్తి, ఎస్సీ బస్తి, టెలికంనగర్ కాలనీలలో రూ.3 కోట్ల 58 లక్షల 50 వేల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, అభివృద్దే ధ్యేయంగా మౌళిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తానని అన్నారు. సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, సీఎం రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మారబోయిన రాజు యాదవ్, డి.వీరేశం గౌడ్, రాంచందర్, యాదా గౌడ్, బి.గోపాల్ యాదవ్, ఆయా డివిజన్ల నాయకులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.







# సీతారామచంద్రస్వామి పట్టాభిషేక మహోత్సవాలు

- చేపట్టవలసిన కార్యాచరణ పై డివిజన్ స్థాయి సమావేశం
- భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలి
- ఆర్డీవో దామోదర్ రావు



**భద్రాచలం మార్చి 21 నవభూమి ప్రతినిధి:** శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం మరియు మహా పట్టాభిషేకం మహోత్సవాలు తిలకించడానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా తమకు అప్పగించిన పనులను ఈనెల 31 వరకు సంబంధిత అధికారులు దిగ్విజయంగా పూర్తి చేసి తమకు కేటాయించిన విధులను పగడ్బందీగా నిర్వహించాలని భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు సంబంధిత అధికారులకు ఆదేశించారు. శుక్రవారం నాడు సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరములో వచ్చేనెల 6, 7 తేదీలలో జరిగే శ్రీసీతారామచంద్రస్వామి కళ్యాణం మరియు పట్టాభిషేకం మహోత్సవాలకు చేపట్టవలసిన కార్యాచరణపై జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం సంబంధిత అధికారులతో డివిజన్ స్థాయి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ జిల్లా అధికారులకు ఆదేశించిన మేరకు కళ్యాణ జరుగు మిథిలా స్టేడియంలో కళ్యాణ మండపాన్ని 24 సెక్టార్లుగా విభజించడం జరిగిందని, ప్రతి సెక్టార్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వేడుకలు వీక్షించేందుకు భక్తుల పర్యవేక్షణకు జిల్లా అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించినట్లు అన్నారు. గత సమావేశంలో జిల్లా కలెక్టర్ సూచించిన విధంగా ప్రత్యేక అధికారులు భక్తులు ఒక సెక్టార్ నుంచి వేరే సెక్టార్ కి వెళ్లకుండా పటిష్ట భారీకేట్లు ఏర్పాటు చేయాలని అలాగే భక్తులకు ఆన్లైన్ ద్వారా లాడ్జిలు బుక్ చేసుకునే విధంగా సౌకర్యం కల్పించడం జరిగిందని అదేవిధంగా ఆన్లైన్ ద్వారా టికెట్లు విక్రయాలు చేపట్టాలని అన్నారు. సెక్టర్ లో విధుల నిర్వహణకు ప్రత్యేక పారిశుధ్య సిబ్బందిని నియమించడం జరుగుతుందని అలాగే ఇప్పటివరకు విధులు నిర్వహించే సిబ్బందికి ప్రత్యేక గుర్తింపు కార్డులు జారీ చేస్తామని పట్టణంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు పర్యవేక్షణకు 25 జోన్లుగా విభజించడం జరిగినందున దానికి సంబంధించిన అధికారులను కూడా కేటాయించడం జరిగిందని అన్నారు. అలాగే వచ్చే భక్తులకు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని అసౌకర్యం కలగకుండా ముఖ్యంగా మజ్జిగ ప్యాకెట్లు, మంచినీటి సరఫరా విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, దాదాపు 200 మంచినీటి కొళాయిలు ఏర్పాటు చేయాలని మంచినీటి సరఫరా పర్యవేక్షణకు 30 మంది, మంచినీటి పరీక్షలు నిర్వహణకు 12 మంది సిబ్బందిని నియమించినందున ప్రతి సెక్టార్కు మంచినీటి సరఫరాకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చేయాలని అన్నారు. అలాగే వాహనాల పార్కింగ్ విషయంలో కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ముఖ్యంగా అగ్ని ప్రమాదాల నివారణకు అగ్నిమాపక వాహనాలను ఎస్టీమ్ గిరీష్ పరికరాలను సిద్ధంగా ఉంచాలని, అలాగే రిస్కుటీములను అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. భక్తులు గోదారిలోకి వెళ్లకుండా పటిష్ట భారీ ఏర్పాటుతోపాటు నాటు పడవలను గజయితగాళ్లను సిద్ధంగా ఉండేలా సంబంధిత అధికారులు చూసుకోవాలని, అలాగే ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే స్వామివారు కళ్యాణ మండపానికి విచ్చేయుచున్నప్పుడు భక్తుల రద్దీ నియంత్రణకు మూడంచెల భద్రత ఏర్పాటు చేయాలని అందుకు పోలీస్ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని, వంతెన పై వాహనాలు ఆగిపోతే తక్షణమే తరలించేందుకు వీలుగా క్రేన్లను సిద్ధంగా ఉంచాలని, 24 గంటలు పని చేయు విధంగా అత్యవసర వైద్య కేంద్రాలను ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అత్యవసర వైద్య సేవలు అందించేందుకు 20 బెడ్లను సిద్ధంగా ఉండేటట్లు చూడాలని, అలాగే ఐసియు వార్డు ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే కళ్యాణం పట్టాభిషేకం వీక్షించడానికి వచ్చే భక్తులకు వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తలంబ్రాల పంపిణీ విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని గతం కంటే ఈసారి 60 చొప్పున తలంబ్రాలు, ప్రసాదం కౌంటర్లు ఏర్పాటు చేసి తలంబ్రాలు అందరికీ అందే విధంగా చూడాలని, పోలీస్ సహకారంతో మొబైల్ తలంబ్రాల కౌంటర్లు కూడా ఏర్పాట్లు చేయాలని, దేవస్థానం ఈవో కి ఆదేశించారు.